తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ శనివారం 18-5-2024 పేజీల్-12

# మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థిని డిస్‌క్వాలిఫై చేయాలి

## వెంకట్రామిరెడ్డి బహిరంగా డబ్బులు పంచారు
## సిఇవో వికాస్‌రాజుకు రఘునందన్ ఫిర్యాదు

హైదరాబాద్,మే17: లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని డిస్‌క్వాలిఫై చేయాలని బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు సీఈఓకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తెలంగాణ సీఈఓ వికాస్ రాజ్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం సమర్పించాశారు. ఈ ఎన్నికల్లో ఒక్కో ఓటర్‌కు ఆయన రూ. 500లు పంపిణీ చేశారని ఆరోపించారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్థానిక పోలీసులు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. పోలింగ్ బూత్‌ల వారీగా లెక్కలు కట్టి

మిగతా 2లో..

# హైదరాబాద్ వర్షాలపై అప్రమత్తం

## జోనల్ కమిషనర్లతో కమిషనర్ సమీక్ష

హైదరాబాద్,మే17: హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలపై కమిషనర్ రోనాల్డ్ రాస్ సమీక్ష నిర్వహించారు. గ్రేటర్ పరిధిలోని 6 జోన్లకు సంబంధించిన జోనల్ కమిషనర్లతో సమావేశమైన కమిషనర్.. వారి జోన్ లో వాటర్ స్టాగ్నేషన్, ట్రాఫిక్ వంటి అంశాలపై చర్చించారు. వీటిపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని వివరాలు

మిగతా 2లో..



# అకాల వర్షంతో అన్నదాత కుదేలు

- ఉమ్మడి జిల్లాలో
- భారీగా
- పంటనష్టం
- తడిసి ముద్దయిన
- కల్లాల్లో
- ఆరబోసిన
- ధాన్యం

వరంగల్,మే17: తెలంగాణ వ్యాప్తంగా అకాల వర్షాలకు రైతులు లబోదిబో మంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం తడిసిపోవడంతో కొనేవారు రాక ఆందోళన చెందుతున్నారు. పంట వేసిన దగ్గర నుంచి పంట చేతికి వచ్చేవరకు, కంటిమీద కునుకు లేకుండా కష్టపడుతున్న రైతన్న.. తీరా పంట చేతికి వచ్చాక దళారుల దగ్గర పోరాడలేక ఓడిపోతున్నాడు. తాజాగా అకాల వర్షాలు రైతన్నను నిండా ముంచేస్తున్నాయి. చేతికందొచ్చిన పంట క్లళెదుటే మట్టిపాలు కావడంతో గుండెలు బాదుకుంటున్నారు. కల్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దవడంతో భోరుమంటున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెద్దఎత్తున

మిగతా 2లో..



# ప్రాంతీయ భావోద్వేగాలను తక్కువ చేయరాదు

## దక్షిణాదిలో ప్రాంతీయ పార్టీలదే ప్రాబల్యం
## బిఆర్ఎస్‌కు అనుకూలంగా విజయశాంతి వ్యాఖ్యలు



హైదరాబాద్,మే17:
రాజకీయాల్లో కొంత కాలంగా సైలెంట్ గా ఉన్న విజయశాంతి హఠాత్తుగా బీఆర్ఎస్‌కు మద్దతుగా తెరపైకి వచ్చారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉండదని కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను విజయశాంతి ఖండించారు. ప్రాంతీయ భావోద్వేగాలు ప్రజా మనోభావాలను వారి ఆత్మాభిమానం వైపు నడిపిస్తూనే వస్తుండడం

మిగతా 2లో..

## విజయవాడ హైవేపై తరచూ

# రోడ్డు ప్రమాదాలు

## 17 బ్లాక్‌స్పాట్స్ గర్తించిన అధికారులు
## ప్రమాదాల నివారణపై మంత్రి కోమటిరెడ్డి సమీక్ష



హైదరాబాద్,మే17: హైదరాబాద్ – విజయవాడ హైవేపై నిత్యం వేల సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. ఆ స్థాయిలోనే ప్రమాదాలూ జరుగుతుండటం అధికారులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. హైదరాబాద్ – విజయవాడ హైవేపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్న 17 బ్లాక్ స్పాట్స్‌ని అధికారులు గుర్తించారు. ఈ ప్రాంతాల్లో ప్రమాదాలను తగ్గించే అంశంపై డా.బీఆర్ అంబేడ్కర్ తెలంగాణ సచివాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఈఎన్సీ గణపతి రెడ్డి, జాతీయ రహదారుల శాఖ అధికారులు పాల్గొన్నారు. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ఎన్ హెచ్ 65పై 17 ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించారు. ప్రాంతాల్లో అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్టు జాతీయ రహదారుల శాఖ గుర్తించింది. సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయడం, కొన్నిచోట్ల ఆరు లేన్లుగా రోడ్డు నిర్మాణం చేయడం, జంక్షన్ డెవలప్ మెంట్స్, ÷ఎజఖ (వెహికిల్ అండర్ పాస్)ల నిర్మాణం, రెండు వైపుల సర్వీస్ రోడ్ల నిర్మాణం వంటి చర్యలతో బ్లాక్ స్పాట్స్ ప్రాంతాల్లో ప్రమాదాలను నివారించాలని

మిగతా 2లో..

# ధాన్యం కొనుగోళ్లలో రేవంత్ సర్కార్ విఫలం

## మంత్రి ఉత్తమ్ వెంటనే రాజీనామా చేయాలి
## బిజెపి ఎమ్మెల్యే ఏలేటి డిమాండ్




హైదరాబాద్,మే17:
కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేసారు. శుక్రవారం బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ సర్కార్ బోగస్ ప్రభుత్వంగా మారిపోయిందని విమర్శలు గుప్పించారు. వడ్లు కొనుగోలులో సీఎం రేవంత్ సర్కార్ విఫలమైందన్నారు. ఎప్పుడు పడిపోతుందో.. తెలియని ప్రభుత్వాన్ని రేవంత్ నడుపు

మిగతా 2లో..

ప్రజాజ్యోతి



# మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థిని డిస్క్వాలిఫై చేయాలి

మొదటిపేజీ తరువాయి..

ఎన్వలప్ కవర్‌లలో ఒక్కో గ్రామానికి డబ్బులు పంపిణీ చేశారని చెప్పారు. 20కి పైగా కార్లు ఉన్నాయని ఫిర్యాదు చేస్తే చేగుంట ఎస్ఐ ఒక్క కారును పట్టుకున్నారని.. అందులో డబ్బులు దొరికాయని అన్నారు. సీపీ సిద్దిపేట, ఎస్పీ మెదక్‌కు సరైన ఆధారాలతో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని చెప్పారు.ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో హరీష్ రావు, మరో ఆరుగురు ఎమ్మెల్యేలు డబ్బుల పంపిణీ చేశారని ఆరోపించారు. రూ. 84లక్షలు 27 పోలింగ్ బూత్‌లకు పంపిణీ చేసే డబ్బులు ఒక్క కారులో దొరికాయని ఆరోపణలు చేశారు. రూ. 84లక్షల డబ్బులను ఃఖా అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ఖాతాలో వేసి డిస్క్వాల్గి÷ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇంకా బీఆర్ఎస్ అధికారంలో ఉందని పోలీసులు అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఇక్కడ న్యాయం జరగకపోతే ఢిల్లీకి పోయి ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. ఎఫ్ఐఆర్‌లో వెంకట్రామిరెడ్డిని ం5గా చేర్చారని.. ఈ విషయాన్ని ఎలక్షన్ కమిషన్ గుర్తించాలని రఘునందన్ రావు తెలిపారు.

# ప్రాంతీయ భావోద్వేగాలను తక్కువ చేయరాదు

మొదటిపేజీ తరువాయి..

దక్షిణాది రాష్ట్రాల సహజ విధానమననారు. ఈ దక్షిణాది స్వీయ గౌరవ అస్థిత్వ సత్యం కాంగ్రెస్ అర్థం చేసుకున్నట్లు, బీజేపీ కనీసం ఆలోచన చెయ్యని అంశం బహుశా కిషన్ రెడ్డి గారి ప్రకటన భావం అని చెప్పుకొచ్చారు. నిజానికి ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉండదని బీజేపీ నేతలే కాదు కాంగ్రెస్ నేతలు కూడా విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే విజయశాంతి కాంగ్రెస్ పార్టీ అర్థం చేసుకుందని.. బీజేపీ నేతలే అర్థం చేసుకోలేదన్నట్లుగా సోషల్ మీడియాలో స్పందించారు. ప్రస్తుతం విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. గత ఎన్నికలకు ముందు ఆమె బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఆమెను పట్టించుకోలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి ఆమె పేరు పరిగణనలోకి తీసకోలేదు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ పట్టించుకోలేదు. కనీసం ప్రచారానికి కూడా పిలువలేదు. కాంగ్రెస్ తీరుపై ఆమె అసంతృప్తిలో ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. విజయశాంతి సొంత పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ తర్వాత తన పార్టీని టీఆర్ఎస్ లో విలీనం చేశారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి టీఆర్ఎస్ తరపున ఎంపీగా గెలిచారు. పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. పార్లమెంట్ లో పోరాడారు. తెలంగాణ ఇస్తే.. టీఆర్ఎస్ ను కాంగ్రెస్ లో విలీనం చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. అయితే తెలంగాణ ఏర్పాటు తర్వాత అలా చేయలేదని విజయశాంతి బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ తరపున మెదక్ అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయారు.

ఆ తర్వాత ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొనకపోయినప్పటికీ.. కాంగ్రెస్ లోనే కొనసాగారు. 2018 ముందస్తు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ గా ఉన్నారు. అయితే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. ఆ తర్వాత బీజేపీలో చేరిపోయారు. బీజేపీలో చేరినా ఎన్నికల వరకూ ఉండలేదు. బీఆర్ఎస్ ను ఓడించే పార్టీ కాంగ్రెస్సేనని అనుకుని మళ్లీ ఆ పార్టీలో చేరారు. ఇన్ని పార్టీలు మారడం వల్ల ఆమెకు రాజకీయాల్లో ప్రాధాన్యత తగ్గుతూ వచ్చింది. తాజాగా బీఆర్ఎస్ కు మద్దతుగా మాట్లాడుతూండటం ఆసక్తికరంగా మారింది.

## విజయవాడ హైవేపై తరచూ
# రోడ్డు ప్రమాదాలు

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం భావిస్తోంది. మంత్రితో సమావేశం అనంతరం ప్రమాదాల నివారణకు చేపట్టబోతున్న పనుల్లో స్పష్టత రానుంది.

ఈ రహదారిపై ఎక్కువ డ్యామేజ్ లు అయినట్లు అధికారులు మంత్రికి తెలిపారు. మొత్తం 17 బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని, వాటిని సంస్కరించేందుకు చర్యలు తీసుకునే అంశంపై ప్రధానంగా చర్చించినట్టు తెలుస్తోంది. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. అండర్ పాస్ లు ఉన్న ప్రదేశాల్లో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయమై అధికారులతో మంత్రి చర్చించారు. చిన్నపాటి వర్షానికే నగర రోడ్లు నదులను మరిపిస్తున్నాయి. దీని ప్రభావంతో కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతోంది. కాలనీలు జలమయం అవుతున్నాయి. ఈ సమస్యల పరిష్కారానికి తీసుకోవాలల్సిన చర్యలపై అటు జీహెచ్ఎంసీ అధికారులతోనూ మంత్రి చర్చించారు. కొత్త రోడ్లు వేసే చోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడుతూ ఉంది. దీనికి తోడు తాత్కాలికంగా వేసిన రోడ్లు డ్యామేజీ అవుతున్నాయి. వాటి మరమ్మతులకు తీసుకోవాల్సిన చర్యలపైనా మంత్రి రివ్యూ చేస్తున్నారు. ఈ సమావేశంలో ఈఎన్సీ గణపతిరెడ్డి, నాయ్ ఆర్వో రజక్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## అకాల వర్షంతో అన్నదాత
# కుదేలు

మొదటిపేజీ తరువాయి..

ధాన్యం వర్షార్పణమైంది. వానల నుంచి పంటను కాపాడుకోవడం కోసం పడరాని పాట్లు పడుతున్నారు రైతులు. దంచికొడుతున్న వానలు అన్నదాతలను నట్టేట ముంచాయి..నోటి కాడి బుక్క నీటిపాలడంతో రైతన్నలు దిగులుతో తలలు పట్టుకుంటున్నారు. కళ్ళాల్లో ఆరబోసిన ధాన్యం వరదల్లో కొట్టుకుపోతుంటే, రైతన్న గుండె చెరువు అవుతుంది. వరంగల్ ఉమ్మడి జిల్లాలో గతవారం రోజుల నుండి కురుస్తున్న వడగండ్ల వానల ప్రభావంతో వివిధ పంటలకు ఊహించిన విధంగా నష్టం వాటిల్లింది. వేసవిలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం అన్నదాత గుండె చేరువయ్యేలా చేసింది. పగబట్టిన ప్రకృతి రైతులు కుమిలి పోయేలా చేస్తోంది. చేతికి వచ్చిన పంట అమ్ముకునే సమయంలో దరిద్రపుగొట్టు వర్షాలు అన్నదాతలను నట్టేట ముంచాయి. వడగండ్ల వానలు రైతులకు ఊహించని విధంగా నష్టాన్ని కలిగిస్తున్నాయి. వడగండ్ల వానల ప్రభావంతో వరి పంటకు ఊహించని విధంగా నష్టం వాటిల్లింది..వరంగల్, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి, జనగామ జిల్లాల్లో వరి పంట మొత్తం వర్షార్పణమైంది..ఇప్పటికే కోతలు పూర్తయి అమ్మకం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు.. చాలా ప్రాంతాల్లో కల్లాల్లో దాన్యం ఆరబోసుకొని అమ్ముకోవడానికి ఎదురుచూస్తున్నారు. మరి కొంతమంది రైతులు రోడ్లపై దాన్యం

ఆరబోసుకుని అమ్ముకోవడానికి కళ్ళలో వత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు. వడగండ్ల వానల నుండి పంటను కాపాడుకోవడం కోసం పడరాని పాట్లు పడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల కారణంగా ధాన్యం కొనుగోలులో కొంత అంతరాయం ఏర్పడింది. ఆ జాప్యం ఇప్పుడు రైతుల గుండె చేరువయ్యాలా చేస్తోంది. చేతికొచ్చిన పంట వర్షార్పరం అయిఃపోతుండడంతో రైతులు తల్లడిల్లిపోతున్నారు. అక్కడా.. ఇక్కడన్న తేడా లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి. ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దడంతో రైతులు తల్లడిపోతున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నదాతలు వేడుకుంటున్నారు. మరోవైపు మామిడి పంటకు కూడా ఇదే రకమైన పరిస్థితి నెలకొంది ఈదురుగాలుల ప్రభావంతో మామిడిపాటంతా నేలరాలిపోయి రైతులు ఆందోళన చెందుతున్నారు.. మిర్చి పంట కూడా దాదాపుగా తుడిచి పెట్టుకుపోతుంది. కళ్ళాల్లో ఆరబోసిన మిర్చి పంటనీతా తడిసి ముద్దమవడంతో రైతులు దిగులుతో తలలు పట్టుకున్నారు. వడగండ్ల వాన ప్రభావంతో తీవ్ర నష్టాన్ని చూసిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు. మరోవైపు వర్షాల ప్రభావంతో ఏర్పడే ఇబ్బందుల నుండి ప్రజలను రక్షించడం కోసం వరంగల్ నగరంతో పాటు జిల్లా కేంద్రాలలో అధికారులు టోల్ ఫ్రీ నెంబర్లను ప్రకటించారు అధికారులు.

# ధాన్యం కొనుగోళ్లలో రేవంత్ సర్కార్ విఫలం

మొదటిపేజీ తరువాయి..

తున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. తాము కాంగ్రెస్‌తో కాదు.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలే బీజేపీతో టచ్‌లో ఉన్నారన్నారు. సివిల్ సప్లైల శాఖామంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి విఫలమన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేయించలేని ఉత్తమ్.. మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తమ్‌కు రైతాంగ సమస్యలపై అవగాహన లేదన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్, జగ్గారెడ్డి మాటలకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. వడ్ల కొనుగోలులో రైస్ మిల్లర్లు రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. రైస్ మిల్లర్లు రైతులను బెదిరించటాన్ని ఖండిస్తున్నామన్నారు. ఎన్నికలు అయ్యాక.. సన్న బియ్యానికి మాత్రమే రూ.500 బోనస్ ఇస్తామనటం అన్యాయమని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వరి ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ చేస్తున్నా ఫలితాలు రావడం లేదన్నారు. గన్నీ బ్యాగుల విషయంలో కావాలని కొరత సృష్టిస్తున్నారని మండిపడ్డారు. వర్షాలతో కల్లాల్లో ధాన్యం కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం టార్పాలీన్ కూడా ఇవ్వలేదని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫసల్ భీమా యోజన కింద విధివిధానాలు తయారు చేసి వానాకాలం పంటకైనా సాయం చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రేవంత్ , మంత్రులకు పాలనపై పట్టు దొరకలేదని వ్యాఖ్యలు చేశారు. మార్కెట్‌లో సీసీ టీవీలు పెడతామన్నారని.. ఎక్కడ పెట్టారని ప్రశ్నించారు. తేమ, తాలు పేరుతో తూకాల్లో తేడాతో రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ మీటింగ్‌కు వ్యవసాయశాఖ మంత్రి పోలేదంటే వీరి పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎంఎస్పీని అమలు చేయలేని అసమర్థ ప్రభుత్వం అంటూ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు వ్యాఖ్యలు చేశారు.

## హైదరాబాద్ వర్షాలపై
# అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి..

అడిగి తెలుసుకున్నారు. వర్షాల కారణంగా రోడ్డుపై పేరుకుపోతున్న బురదను క్లియర్ చేయాలని ఆదేశాలు ఇచ్చారు.మరో 5 రోజులపాటు వర్షం కురిసే అవకాశం ఉండడంతో నిరంతరం అలెర్ట్ గా ఉండాలని చెప్పారు. ఎక్కడైన మ్యాన్ హోల్ ఓపెన్ గా కనిపించి.. ఏదైనా ఘటన జరిగితే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు . వర్షం పడి, రోడ్లపై నీళ్లు ఆగిన సమయంలో ఇంజనీరింగ్ సిబ్బంది సరిగా ఎందుకు పని చెయ్యడం లేదపి కమిషనర్ రోనాల్డ్ రాస్ సీరియస్ అయ్యారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఇంజినీరింగ్ సిబ్బంది ఎందుకు సీరియస్ గా తీసుకోవడం లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ లక్ష్యం

ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక : కాంగ్రెస్ పార్టీ రైతు రుణమాఫీకి కట్టుబడి ఉందని, ఆగస్టు 15 లోపు ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్, కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు అన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం వెలికట్ట చౌరస్తా వద్ద శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్క నిరుపేదలకు సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తెలంగాణలో సన్న బియ్యం దిగుబడి పెరిగితే పేద ప్రజలకు సన్న బియ్యం అందజేయడం జరుగుతుందనే సదుద్దేశంతో సన్న రకం వడ్లకు బోనస్ ప్రకటించడం జరిగిందని కానీ విపక్షాలు ముఖ్యమంత్రి మాటలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనులను సైతం కాంగ్రెస్ పార్టీ పూర్తి చేస్తోందని ఆ అక్కసుతోనే ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అకాల వర్షాలకు తడిసిన వడ్లను చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని, దీనిపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ సమావేశంలో గౌడ సంఘం జిల్లా కార్యదర్శి పెద్దంకుల శ్రీకాంత్ అడ్వకేట్, మండల యువజన నాయకులు మూడోజు సిద్దులు, మంగలి శ్రీను, బూర్గుల నరేందర్ రావు, కొండ్ర నరేందర్, మెరుగు ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగవంతం చేయాలి

## – జడ్చర్ల, మిడ్జిల్ మండలాలలో పనులు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జి రవి నాయక్



మహబూబ్ నగర్ మే 17 ( ప్రజా జ్యోతి బ్యూరో ) అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతులు, రిపేర్ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జడ్చర్ల, మిడ్జిల్ మండలం లలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులు తనిఖీ చేశారు. జడ్చర్ల మండలం గంగా పూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మిడ్జిల్ మండలం వసుపుల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా జరుగుతున్న ఎలక్ట్రిఫి కేషన్ పనులు, టాయి లెట్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పనుల వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలల్లో వాటర్ సంప్ పనులు కూడా మొదలు పెట్టాలని, పనులు వేగవంతం చేసి పాఠశాలలు ప్రారంభం కు ముందే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి రవీందర్, ఆయా మండలాల ఎం.ఈ.ఓ.లు, ఎం.పి.డి. ఓ లు, ప్రధానో పాధ్యాయులు పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో నకిలీ పత్తి విత్తనాల పట్టివేత



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 17 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మక్తల్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో భూత్పూర్ గ్రామంలో నకిలీ పత్తి విత్తనాలు రైతులకు అమ్ముతున్నారన్న పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 56.66 కిలోల నకిలీ పత్తి విత్తనాలు పట్టుకొని మక్తల్ పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగిందని ఏఎస్ఐ ఎల్లయ్య తెలిపారు. భూత్పూర్ గ్రామానికి చెందిన బోయ రాము ఇంట్లో 40,000 రూపాయల విలువ గల 40.780 కిలోల నకిలీ పత్తి విత్తనాలు మరియు బోయ అంజప్ప ఇంట్లో16,000/- రూపాయల విలువ గల 16.880 కిలోల నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ ఎల్లయ్య మాట్లాడుతూ ఎవరైనా నకిలీ పత్తి విత్తనాలు రైతులకు అమ్మిన ఇంటిలో నిల్వ ఉంచిన అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు కొనుగోలు చేసిన విత్తనాలకు రసీదులు పొందగలరని విత్తనాలకు కొనుగోలు చేసే ముందు జాగ్రత్తలు వహించి విత్తనాలు నకిలీవ లేదా నమ్మదగిన విత్తనాల తెలుసుకొని కొనుగోలు చేయాలని రైతులకు వ్యవసాయ అధికారి బి.మిథున్ చక్రవర్తి సూచించారు. నకిలీ పత్తి విత్తనాలను అక్రమంగా నిలువ ఉంచి రైతులకు అమ్ముతున్నందున బోయ రాము,బోయ అంజప్పల పై వ్యవసాయ అధికారి బి.మిథున్ చక్రవర్తి పంచనామా అనంతరం కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ఈవిఎం భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్‌ను తనిఖీ చేసిన ఎస్పీ హర్షవర్ధన్

మహబూబ్ నగర్ మే 17 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఈ నెల 13న జరిగిన పార్లమెంట్ ఎన్నికల, పాలమూరు యూనివర్సిటీ నందు ఈవిఎం లను భద్రపరచిన స్ట్రాంగ్ రూంల బందోబస్తును జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భద్రతా ఏర్పాట్లు ఎప్పటి కప్పుడు 24/7 మూడంచెల భద్రతా నిఘా పెట్టాలని అలాగే సిసి కెమెరా అబ్జర్వేషన్ సక్రమంగా వుండేలా అధికారులకు ఆదేశాలు జారీచేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రాములు, ఎ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డిఎస్పీ రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# టెంపుల్ జ్యువెలరీ 'పవిత్రం' కలెక్షన్ ప్రారంభించిన పీఎంజే

హైదరాబాద్, మే 17 (ప్రజా జ్యోతి) : భారతీయ దేవాలయాల దివ్య హస్తకళకు చిహ్నంగా పిఎంజె జ్యువెలరీ 'పవిత్రం' పేరుతో కలెక్షన్‌ను రూపొందించిందని పీఎంజే జ్యువెల్స్, మర్చండైజింగ్ హెడ్ నీరవ్ చల్లా శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ దక్షిణ భారతీయ ఆర్కిటెక్చరల్ అద్భుతాల వైభవం నుంచి ప్రేరణ పొంది రూపొందించ బడిందన్నారు. ఈ సేకరణలోని ప్రతి భాగం పవిత్రమైన మూలాంశాలతో పాటు ఆధ్యాత్మిక సారాంశాన్ని కలిగి ఉంటుందన్నారు. నూతనంగా ప్రారంభించబడిన ఈ సేకరణ దేశంలోని అన్ని పీఎంజే స్టోర్‌లలో అందుబాటులో ఉంటుందన్నారు. పవిత్రం కలెక్షన్ కోణార్క్ సూర్యదేవాలయం, మల్లికార్జున దేవాలయం, మీనాక్షి అమ్మ దేవాలయం, పద్మనాభ స్వామి దేవాలయం, తిరుపతి వేంకటేశ్వర దేవాలయం వంటి తదితర దేవాలయాల గొప్పతనాన్ని, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను తెలియజేస్తుందని అన్నారు.




## ఉపాధి హామీ పనులను తనిఖీ

# చేసిన అడిషనల్ ట్రైనింగ్ కలెక్టర్ ఉమా హారతి





నవాబుపేట్ మే 17 (మన తెలంగాణ) నవాబుపేట్ మండల పరిధిలోని చిడిగిద్ద గ్రామంలో ఉపాధి హామీ పనులను వికారాబాద్ జిల్లా అడిషనల్ ట్రైనింగ్ కలెక్టర్ ఉమా హారతి శుక్రవారం పరిశీలించారు. అక్కడున్నటువంటి ఉపాధి హామీ కూలీలతో సమయానికిలంగా డబ్బులు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉపాధి హామీ కూలీలకు ఏమైనా సమస్యలు ఉన్నాయేమో అని కూడా అడిగి తెలుసుకున్నారు చిడిగిద్ద గ్రామంలోని ఉపాధి హామీ పనులను పరిశీలించిన అనంతరం మండల కేంద్రంలోని ఈ జి ఎస్ ఆఫీసును సందర్శించారు. ఈ ఆఫీసులో ఉపాధి హామీ కూలీల మాస్టర్లు ఎలా ఇస్తున్నారని వారు చేసిన ఉపాధి హామీ పనులను ఎలా కంప్యూటర్లో ఎంట్రీ చేస్తున్నారని అదేవిధంగా ఉపాధి హామీ పనులకు సంబంధించి పూర్తి వివరాలు ఈజీఎస్ ఆఫీసులో తెలుసుకోవడం జరిగింది. ఉపాధి హామీ పనుల యొక్క రికార్డులను మరియు కంప్యూటర్ రికార్డులను కూడా పరిశీలించి వాటి యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అజయ్ కుమార్, ఏపీవో లక్ష్మీదేవి, సిసి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# బాలుడి కుటుంబానికి న్యాయం చేయాలి

## – పాలిషింగ్ యూనిట్ యజమానిపై కేసు నమోదు చేయాలి

## – సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి



తాండూర్ మే 17 ప్రజా జ్యోతి :- కుక్క దాడిలో మృతి చెందిన బాలుడి కుటుంబానికి న్యాయం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కె శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పాలిషింగ్ యూనిట్ యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.సాయినాథ్ అనే బాలుడి కుటుంబ సభ్యులకు న్యాయం జరిగే వరకు సిఐటియు అండగా ఉంటుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ పేర్కొన్నారు.గత మూడు రోజుల క్రితం తాండూరు మండలం గౌతాపూర్ గ్రామ సమీపంలో 5 నెలల బాలుడిని ఓ పెంపుడు కుక్క దాడి చేయడంతో బాలుడు మృతి చెందడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. పెంపుడు కుక్క యజమాని అయినా నాగభూషణం ను ఎందుకు అరెస్టు చేయలేరని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం కూడా బాధిత కుటుంబాన్ని ఆదుకొని, నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. బాధితులకు న్యాయం జరగలేనిచో తాండూరు డిఎస్పీ, జిల్లా ఎస్పీ,జిల్లా కలెక్టర్ లకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.

# ప్రజల దాహార్తిని తీర్చిన మాజీ సర్పంచ్ దవల్ గారి గోపాల్ రెడ్డి

## – గ్రామంలో బోరు మరమ్మతులు చేయించి బోర్ వేయించిన మాజీ సర్పంచ్



చేవెళ్ల మే 17(ప్రజా జ్యోతి): అసలే వేసవి కాలం ఆ ఊరిలో అంతంత మాత్రమే నీళ్లు అదే సమయంలో పాడైపోయి మరమ్మత్తులకు నోచుకొని బోరు ఊరి ప్రజల దాహార్తి తీర్చేందుకు మాజీ సర్పంచ్ దవల్గారి గోపాల్ రెడ్డి బోరు మరమ్మత్తులు చేపించి ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించారు. చేవెళ్ల మండలం పరిధిలోని పామేన గ్రామంలో బోరు పాడైపోవడంతో వేసవిలో ప్రజలు నీళ్ళ కోసం ఇబ్బందులు పడుతున్న సమయంలో గ్రామ మాజీ సర్పంచ్ ధవల్గారి గోపాల్ రెడ్డి తన సొంత ఖర్చులతో గ్రామ ప్రజల సౌకర్యార్థం బోరు మరమ్మత్తులు చేయించి ప్రజలకు మంచినీరు అందేలా చేశారు. అలాగే గ్రామంలో మరో కొత్త బోర్ వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పామేన గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ముందుండి పరిష్కరిస్తానన్నారు. గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా బోర్ వేయిస్తున్నానన్నారు. బోరుకు మరమ్మత్తులు చేయించి మరో బోర్ వేయించిన మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డిని గ్రామ స్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యనారాయణ చారి, మండల కార్యదర్శి ఎర్ర గోపాల్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ సరళ విజయ్ కుమార్, కావలి వెంకటేష్, అనిల్, నిరంజన్, శ్రీకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రైతులు పామాయిల్ సాగు వైపు మొగ్గు చూపాలి

– జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారిని నీరజ గాంధీ

– వెలిజర్ల రైతు వేదికలలో ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన



**షాద్ నగర్, మే 17(ప్రజాజ్యోతి):** రైతులు పామ్ ఆయిల్ పంట సాగుపై ముగ్గు చూపాలనీ రంగారెడ్డి జిల్లా జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారిని నీరజ గాంధీ రైతులకు సూచించారు. ఫరూక్ నగర్ మండలం వెలిజర్ల రైతు వేదికలో ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారిని నీరజ గాంధీ మాట్లాడుతూ వ్యవసాయంలో రైతులు నూతన పద్ధతులు పాటించాలని ప్రధానంగా రంగారెడ్డి జిల్లాలో రైతులు పామాయిల్ వైపు మొగ్గు చూపాలని సూచించడం జరిగింది. పామ్ ఆయిల్ పంటకు మొక్కల పైన మరియు డ్రిప్ ఇరిగేషన్ కు మరియు పంట నిర్వహణ కొరకు గవర్నమెంట్ రాయితీ లు ఇవ్వడం జరుగుతుంది, గవర్నమెంట్ ఇచ్చేటువంటి రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగింది. రాష్ట్ర ఫామ్ ఆయిల్ సలహాదారులు డాక్టర్ బి.ఎన్ రావు మాట్లాడుతూ పామాయిల్ ప్రధానంగా ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుంటుంది అదేవిధంగా చీడపీడల బెడద అనేది కూడా తక్కువగా ఉంటుంది ఒక ఎకరానికి 8 నుంచి 12 టన్నుల దిగుబడి అనేది రావడం జరుగుతుంది. దీని ద్వారా రైతుకు ఒక ఎకరానికి నికరంగా లక్ష రూపాయల వరకు మిగులుతుంది అని వివరించారు. అదేవిధంగా పామాయిల్లో మూడు సంవత్సరాల పాటు అంతర పంటలు అన్ని రకాలైనటువంటి కూరగాయలు మొక్కజొన్న పత్తి కంది. అరటి మరియు బొప్పాయి పంటలు సాగు చేసుకోవచ్చని వివరించడం జరిగింది, పామాయిల్ ప్రధానంగా మూడున్నర ఏళ్లకు పంట స్టార్ట్ అయి 30 ఏళ్ల పాటు నిరవధికంగా దిగుబడి అనేది రావడం జరుగుతుంది. నీటి వసతి ఉన్న రైతులు ఈ పంటను వేసుకోవాలని సూచించడం జరిగింది. వాల్యూ ఆయిల్ గ్యాస్ సర్వీసెస్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ రామ్మోహనరావు గారు మాట్లాడుతూ కంపెనీ రైతులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటుంది, మండలానికి ఒక ఫీల్డ్ ఆఫీసర్ నియమించడం జరిగింది వారి ద్వారా నిరంతరం పంట పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. రైతులకు క్షేత్ర సందర్శన లా ద్వారా అవగాహన కల్పిస్తామని వివరించారు. షాద్ నగర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ రాజరత్నం మాట్లాడుతూ వ్యవసాయంలో రైతులు పామాయిల్ సాగు చేస్తూ అందులో అంతర పంటలుగా పత్తి మొక్కజొన్న కూరగాయలు చిరుధాన్యాలు పండించి అధిక లాభాలు పొందాలని వివరించడం జరిగింది. ఈ సమావేశనికి హాజరైన అధికారులు షాద్ నగర్ డివిజన్ ఉద్యానవన అధికారిని ఉషారాణి, వెల్జర్ల క్లస్టర్ ఏఈఓ రమణ రావు, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ మల్లారెడ్డి రైతులు పాల్గొన్నారు.

# ఫామ్ హౌస్ దొంగలకు సద్ది మోస్తున ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

– అసత్య ఆరోపణలు మానుకోవాలి

– యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుందా మల్లికార్జున్



**అచ్చంపేట మే 17( ప్రజా జ్యోతి)** అచ్చంపేటలోగువ్వల, బాలరాజు రౌడీ రాజ్యం పోయి ఇందిరమ్మ రాజ్యం వచ్చింది.నిరంకుశ పాలన పోయింది,ప్రజా పాలన వచ్చింది. డాక్టర్ వంశీకృష్ణ గెలుపు తో నే స్వేచ్ఛ వాతావరణం ఏర్పడింది. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అసత్య ఆరోపణలు . మానుకోవాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్.అన్నారుఅచ్చంపేట పట్టణం లో సాయి నగర్ కాలనీ లో జరిగిన సంఘటన ను రాజకీయం చేస్తూ లేని పోని ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ అసత్య ఆరోపణలు మానుకోవాలి అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్ అన్నారు.. శుక్రవారం అచ్చంపేట పట్టణంలో యూత్ కాంగ్రెస్ నేతలతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. గడచిన పది సంవత్సరాలు అచ్చంపేట టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజ్ నిరంకుశ పాలన లో అనేక అక్రమాలు,బెదిరింపులు, దాడులు, కిడ్నాప్లతో ల తో ప్రజలు భయభ్రాంతులతో ఉండే వారు. కాంగ్రెస్ పార్టి అధికారం లోకి రాగానే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఎంఎల్ఏ గా గెలిచిన వెంటనే స్వేఛ్ఛా వాతావరణం నెలకొంది. ఫాం హౌస్ దొంగలకు సద్ది మోస్తున్న %=ా% ప్రవీణ్ కుమార్. గతంలో జరిగిన సంఘటన ల లో ఎందుకు జోక్యం చేసుకోలేదు. అపుడు కేసిఆర్ దొర పాలన వద్దు అంటీవి , ఇపుడు కేసిఆర్ పాలన ముద్దు అంటున్నావ్,, స్థిరత్వం లేదు, రాజకీయ అవగాహన లేదు మీకు.మీరు సపోర్ట్ చేస్తున్న గువ్వల బాల్ రాజ్ పెద్ద రౌడీ అలాంటి వ్యక్తి నీ పక్కన పెట్టుకొని అచ్చంపేట లో రౌడీ రాజకీయం అనడం ఎంత వరకు సమంజసం. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజ్ అవినీతి, అక్రమాలు, పై బహిరంగ చర్చకు సిద్ధం మీరు సిద్ధం అయితె రండి.అచ్చంపేట లొ గువ్వల బాల్ రాజ్. రౌడి రాజ్యం పోయి ఇందిరమ్మ రాజ్యం వచ్చింది.గువ్వలా బాల్ రాజ్ నిరంకుశ పాలన పోయింది,, వంశీ కృష్ణ ప్రజా పాలన వచ్చింది. ఇపుడు అచ్చంపేట ఫ్రీడమ్ గా ఉంది... నిరంతరం ప్రజా సేవ చేస్తూ ప్రజలకు అన్ని రకలుగా అందుబాటులో ఉంటూ న్న ఎంఎల్ఏ డాక్టర్ వంశీ కృష్ణ పై లేని పోని ఆరోపణలు చెస్తే ఊరుకునే ప్రసక్తే లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నేతలు దాశరథీ పవన్, కృష్ణ నాయక్, శివ,చెన్నాకేసువులు పాల్గొన్నారు.

## పౌల్ట్రీ రైతులపై విధించిన

# ప్రాపర్టీ టాక్స్ (ఆస్తి పన్ను) మినహాయింపు ఇవ్వాలి

– మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన ఎమ్మెల్యే శంకర్



**షాద్ నగర్, మే 17(ప్రజాజ్యోతి):** షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పౌల్ట్రీ రైతులపై విధించిన ప్రాపర్టీ టాక్స్ (ఆస్తి పన్ను) మినహాయింపు గురించి రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావుని కలిసి పాత బకాయిల వసూలు గురించి షాద్ నగర్ మున్సిపాలిటీ పౌల్ట్రీ రైతులకు జారీ చేసిన ఆదేశాలను రద్దు చేయాలని కోరుతూ మంత్రికి విన్నవించడం జరిగింది. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేకంగా కలుసుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న విధానాన్ని అనుసరిస్తూ పాతబాకిలను పూర్తిగా రద్దు చేయమని ఎమ్మెల్యే గారు మంత్రిని కోరడం జరిగిందని మీడియాకు వివరించారు.

# పదేళ్లలో మోరీలు తీయొద్దన్నమా..?

– ఇన్నేళ్ళు వాళ్ళు వంకర, టింకర పనులే చేశారు

– షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

– లింగారెడ్డి గూడ గ్రామాన్ని సందర్శించిన "ఎమ్మెల్యే శంకర్" తదితరులు

– కాలువ నిర్మాణానికి ఎన్ని నిధులైన వెచ్చిస్తా ..

– పనికి మాలిన విమర్శలను పట్టించుకోను




**నందిగామ, మే 17(ప్రజాజ్యోతి)** పరిపాలన అనుభవం లేకుండా గత పాలకులు "వంకరటింకర" పనులు చేశారని, గత పదేళ్లలో తాము మోరీలు తీయొద్దన్నమా? మంచి పనులు చేయొద్దని చెప్పామా..? చేతనైన పనులు చేయకుండా కొందరు ఇతరులపై మాట్లాడతారని వాటిని తాము పట్టించుకోమని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" స్పష్టం చేశారు. గత పాలకుల తీరుపై ఈ సందర్భంగా నర్మగర్భంగా విమర్శలు గుప్పించారు. ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డి గూడ గ్రామంలో మురికి కాలువ రాజకీయం అంటూ ఇటీవల స్థానిక ఎంపిటిసి భీష్వరామకృష్ణ తదితర గ్రామ నాయకులు ప్రజలు మీడియాను ఆశ్రయించిన సంగతి పాఠకులకు విదితమే. ఈ వ్యవహారంపై స్పందించిన "ఎమ్మెల్యే శంకర్" మండల పార్టీ అధ్యక్షుడు స్థానిక నాయకుడు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, చెంది తిరుపతిరెడ్డి స్థానిక యువ నాయకుడు లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు ఎమ్మెల్యే వెంట కాలువ పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ స్థానిక ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో వంకరటింకర పనులు చేసుకుంటూ గత పాలకులు పోయారని విమర్శించారు. చేతకాని మాటలు మాట్లాడుతూ వాటిని ఇతరులపై వేయడం మీడియాను కూడా పక్కదారి పట్టించడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వెంచర్ వద్ద పైపుల్లో చెత్తాచెదారం నిండిపోయిందని దీనివల్ల నీరు నిలిచిపోయిందని తామేమైనా మోరీలు తీయొద్దన్నామా? శుభ్రం చేయొద్దన్నామా? అని ఎమ్మెల్యే శంకర్ మీడియాతో ప్రశ్నించారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ కట్టుబడాలే తప్ప ఇతరులపై నేపంవేసి తప్పించుకోవద్దని శంకర్ విమర్శకులకు సమాధానం చెప్పారు. లింగారెడ్డి గూడ గ్రామంలో కాలువ పనులకు ఎంత ఖర్చైనా భరిస్తామని దాదాపు భవిష్యత్తు తరాలకు ఎన్నెన్నో ఈ కాలువ పనులు పనికి వచ్చేలా ఉపయోగంలోకి తెస్తామని




స్పష్టం చేశారు. లింగారెడ్డి గూడ గ్రామంలో ఎంతోమంది నాయకులు ఉన్నారని వారందరినీ దృష్టిలో పెట్టుకొని కూడా భవిష్యత్ తరాలకు ఉపయోగపడే మంచి పనులు గ్రామానికీ చేపడతామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, చెంది తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, మల్లేష్ యాదవ్, సురేష్ గౌడ్, లింగారెడ్డి గూడా అశోక్, ఫకీర్ భాష, రమేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, గణేష్ యాదవ్, మల్లేష్ గౌడ్, ధనుంజయ గౌడ్, రాజు రెడ్డి, శంకరయ్య యాదవ్, హరికృష్ణ, లక్ష్మీ కాంత్ రెడ్డి, రవి చారి, చందు యాదవ్, మంగలి మల్లేష్, గంజి సంగ్రామ్, గంజి సురేష్, శివకుమార్, శేఖర్ గౌడ్, నారాయణ గౌడ్, మంగలి రామచంద్రయ్య, దాదేమియా, కుమార్, శీను, యాదయ్య, శేఖర్, సుధాకర్, మహదేవ్, దేవా, భీష్వ రమేష్, మల్లేష్, బక్కని కృష్ణయ్య,మరియు గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో 2వ ఎడిషన్ హైదరాబాద్‌లో

# భారతదేశపు అతిపెద్ద గ్రీన్ బిల్డింగ్ ఎగ్జిబిషన్



**శేరిలింగంపల్లి,మే17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వ మద్దతుతో 70 మందికి పైగా బిల్డర్లు, డెవలపర్లు, ఆర్థిక సంస్థలు %ఒ% కొనుగోలుదారులతో, మూడు రోజుల ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో 2024 శుక్రవారం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ప్రారంభమైంది.ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సిఐఐ ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో యొక్క 2వ ఎడిషన్,ఐజిబిసి సర్టిఫైడ్ గ్రీన్ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌లు, ఉత్పత్తులు, సాంకేతికతలను ప్రదర్శించే భారతదేశపు అతిపెద్ద ప్రదర్శన.ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో ఈ మూడు రోజులలో పూర్తిగా అందరికీ అందుబాటులో ఉంటుంది - 17, 18, %ఒ% 19 మే 2024 తేదీలలో హాల్ నెం. 1 %ఒ% 3లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఉదయం 10 నుండి రాత్రి 8 గంటల వరకు.ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో 2024 సాంప్రదాయ భవనాల కంటే ఐజిబిసి-సర్టిఫైడ్ లేదా ప్రీ-సర్టిఫైడ్ గ్రీన్ ప్రాజెక్ట్‌లను ఎంచుకోవడం ద్వారా పచ్చని భవిష్యత్తు కోసం పెట్టుబడి పెట్టడానికి భావి కొనుగోలుదారులను చైతన్యపరచడం ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎగ్జిబిషన్ 70ం ప్రముఖ డెవలపర్‌లకు స్థిరమైన నివాసాన్ని అందిస్తున్న వారి 75,0000 హౌసింగ్ యూనిట్‌లను ప్రదర్శించడానికి వేదికను అందించింది. ప్రారంభ వేడుకలో తెలంగాణ ప్రభుత్వం నీటిపారుదల, ఆహారం %ఒ% పౌరసరఫరాల శాఖ (ఇరిగేషన్, ఫుడ్ %ఒ% సివిల్ సప్లైస్) మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్రంలో హరిత భవనాల ఉద్యమంలో ఐజిబిసి పాల్గొన్న డెవలపర్‌ల కృషిని ప్రశంసించారు.ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో 2024 అనేది స్థిర జీవనపు ప్రాముఖ్యతను హైలైట్ చేసే ఒక అద్భుతమైన ప్రయత్నం. ఐజిబిసి ప్రయత్నాల కారణంగా అతి ఎక్కువగా రిజిస్టర్డ్ గ్రీన్ బిల్డింగ్ ఫుట్‌ప్రింట్ పరంగా ప్రపంచంలోని మొదటి మూడు దేశాలలో భారతదేశం ఒకటి అని తెలిసి గర్వపడుతున్నాను.ఇలాంటి సంఘటనలు మన పౌరుల శ్రేయస్సు మన సహజ వనరుల పరిరక్షణకు కీలకమైన శక్తి సామర్థ్యం, నీటి సంరక్షణ మరియు ఆరోగ్యకరమైన జీవన వాతావరణం వంటి గ్రీన్ హోమ్‌ల యొక్క అనేక ప్రయోజనాల గురించి అవగాహన పెంచాయి", అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణా ప్రభుత్వం యొక్క ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ %ఒ% కమ్యూనికేషన్ల శాఖలు పరిశ్రమలు %ఒ% వాణిజ్యం,లెజిస్లేటివ్ వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ,ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో 2024 సుస్థిర అభివృద్ధి పర్యావరణ స్పృహ పట్ల తెలంగాణకు ఉన్న నిబద్ధతకు నిదర్శనం. భారతదేశపు మొట్టమొదటి ప్లాటినమ్ గ్రీన్ బిల్డింగ్ అయిన ఐజిబిసి ప్రధాన కార్యాలయం మన స్వంత హైదరాబాద్‌లో ఉందని తెలిసి నేను సంతోషిస్తున్నాను. గ్రీన్ బిల్డింగ్ పద్ధతులను ప్రోత్సహించడంలో,పర్యావరణ అనుకూల గృహ ఎంపికలను ప్రదర్శించడంలో వారి ప్రయత్నాల కోసం ఐజిబిసి నాయకత్వాన్ని మరియు దాని వాటాదారులను నేను అభినందిస్తున్నాను. ఈ ప్రదర్శన కాబోయే కొనుగోలుదారులు, పెట్టుబడిదారులు,పరిశ్రమ వాటాదారులకు వినూత్న స్థిరమైన పరిష్కారాలను అన్వేషించడానికి, మన రాష్ట్రం మరియు దేశానికి పచ్చని మరింత స్థిరమైన భవిష్యత్తుకు దోహదపడే సమాచార నిర్ణయాలు తీసుకోవడానికి ఒక వేదికగా ఉపయోగపడింది", అని చెప్పారు.ఐజిబిసి జాతీయ వైస్ చైర్మన్ సి.శేఖర్‌రెడ్డి ఈ కార్యక్రమం ఆశాజనకంగా ప్రారంభం కావడం పట్ల వారి హర్షాన్ని వ్యక్తం చేస్తూ, "ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో 2024 ప్రారంభ రోజున డెవలపర్‌లు,కాబోయే కొనుగోలుదారుల నుండి అద్భుతమైన ప్రతిస్పందనను చూడటం మాకు సంతోషంగా ఉంది.క్రెడయ్ ఒక ఎంఒయు భాగస్వామిగా ఉండటం అనేది గ్రీన్ ప్రాపర్టీ షో 2024తో సహా అన్ని ఐజిబిసి గ్రీన్ బిల్డింగ్ కార్యక్రమాలలో పాల్గొనే కార్యాచరణ. ఈ ఎగ్జిబిషన్ ఇంధన సామర్థ్యం, నీటి సంరక్షణ మరియు ఆరోగ్యకరమైన జీవన వాతావరణంతో సహా హరిత భవనాల యొక్క అనేక ప్రయోజనాల గురించి అవగాహన పెంపొందించే దిశగా ఒక కీలకమైన అడుగు,అని అన్నారు. ఐజిబిసి హైదరాబాద్ చాప్టర్ కో-ఛైర్మన్ శ్రీనివాస్ మూర్తి, భారతదేశపు ఏకైక గ్రీన్ ప్రాపర్టీ షోను నిర్వహించేందుకు ఐజిబిసితో రాష్ట్ర భాగస్వామిగా తమ మద్దతును అందించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రీన్ బిల్డింగ్ మూవ్‌మెంట్‌లో చేరాలని సిఐఐ - ఐజిబిసికి దాని హరిత సాధనలు మరియు సుస్థిరతను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలలో మద్దతు ఇవ్వాలని ఆయన వాటాదారులందరినీ ఆహ్వానించారు.మిస్టర్ ఎం. ఆనంద్ - డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజిబిసి), హరిత భవనాల యొక్క స్పష్టమైన ప్రయోజనాలను హైలైట్ చేశారు. "ఐజిబిసి గ్రీన్ హోమ్‌లు శక్తి వినియోగాన్ని 30% వరకు,నీటి వినియోగాన్ని 20% వరకు తగ్గిస్తాయి,ఇది నివాసితులకు గణనీయమైన ఖర్చును ఆదా చేస్తుంది.అంతేకాకుండా,ఈ గృహాలు బయట ఉన్న గాలి నాణ్యతను మెరుగుపరచడంతో సహజ కాంతి వెంటిలేషన్‌కు ఆస్కారాన్ని అందించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తాయి.ఎగ్జిబిషన్ ఫ్లోర్ వివిధ రకాలైన గ్రీన్ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌లు, స్థిరమైన ఉత్పత్తులు,డెవలపర్‌ల నుండి అత్యాధునిక సాంకేతికతలను ప్రదర్శిస్తుంది. సందర్శకులు ఈ ఆఫర్‌లను అన్వేషించడానికి, డెవలపర్‌లతో సంభాషించడానికి,గ్రీన్ హోమ్‌లలో పెట్టుబడి పెట్టడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి పూర్తి వివరాలను పొందేందుకు అవకాశం ఉంది.

# రైతులకు శుభవార్త: కీలక ప్రకటన చేసిన ప్రభుత్వం



**శేరిలింగంపల్లి, మే 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతోంది. అప్పటి నుంచే పంట బీమా పథకాన్ని అమలు చెయ్యాలి అనుకుంటున్న ప్రభుత్వం.. అందుకు కార్యాచరణ సిద్ధం చేసుకుంటోంది.దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. వ్యవసాయశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష చేశారు. బీమాను అమలుచేసే కంపెనీలను ఎంపిక చేసేటప్పుడు ఒకటికి రెండుసార్లు పరిశీలించి.. రైతులను పూర్తిగా ఆదుకునేలా బీమా కవరేజ్ ఉండేలా చెయ్యాలని మంత్రి సూచించారు. అలాగే.. ఖరీఫ్ సాగులో భూసార పెంపుకోసం పచ్చిరొట్ట విత్తనాలను సబ్సిడీపై రైతులకు వెంటనే ఇవ్వాలని ఆదేశించారు. ఈ పనిని టీఎస్ సీడ్స్ అధికారులకు అప్పగించారు. ఈమధ్య కురిసిన అకాల వర్షాల్లో పంట నష్టపోయిన రైతులకు మొదటి విడత పరిహారం 15 కోట్లు పంపిణీ పూర్తవ్వడంతో ఏప్రిల్ (రెండోవిడత), మే (మూడోవిడత)లో జరిగిన పంట నష్ట వివరాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. భూసార పరీక్ష కోసం మట్టి నమూనాలు ఇచ్చే రైతులకు, వచ్చే నెలాఖరులోగా ఫలితాలు ఇచ్చేలా చెయ్యాలని కోరారు.ఢిల్లీ చుట్టుపక్కల రైతులు పంటలను తగలబెట్టడం వల్ల అక్కడ వాతావరణ కాలుష్యం పెరుగుతోంది. అలా తెలంగాణలో జరగకుండా.. రైతులు పంటలను తగలబెట్టకుండా.. వారికి తగిన అవగాహన కలిగించాలని, వినకపోతే, జరిమానాలు కూడా విధించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న, జొన్న, పొద్దుతిరుగుడును నెలాఖరులోగా కొనాలని అధికారులకు తెలిపారు.ఉద్యానశాఖ అధ్వర్యంలో ప్రభుత్వం కేటాయించిన భూముల్లో మోడ్రన్ టెక్నాలజీతో పండ్లతోటల పెంపును ప్రోత్సహించాలని మంత్రి కోరారు. ఆయిల్ పామ్ కంపెనీల పనితీరు ఆధారంగా చర్యలు తీసుకోవాలనీ, మల్బరీసాగుకు అనుకూల ప్రాంతాల్ని ఎంపిక చేసి, పట్టు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.ఇప్పుడు రైతులు ఏప్రిల్‌లో జరిగిన పంట నష్టం పరిహారాన్ని ప్రభుత్వం నుంచి పొందాల్సి ఉంటుంది. ఇందుకోసం వ్యవసాయ శాఖ అధికారులకు కాల్ చేసి ఎప్పుడు ఇస్తారో తెలుసుకోవచ్చు. తద్వారా త్వరగా పరిహారం పొంది.. ఖరీఫ్ సాగు చేపట్టేందుకు వీలవుతుంది అని అన్నారు.

# సీబీఎస్ఈ ఫలితాలలో 'మంథన్' విద్యార్థులు అద్భుత విజయాలు



**శేరిలింగంపల్లి,మే17(ప్రజాజ్యోతి):** తెల్లాపూర్‌లోని మంథన్ పాఠశాల విద్యార్థులు ఇటీవల విడుదలైన సీబీఎస్ఈ 10, 12వ తరగతి ఫలితాలలో అద్భుత విజయాలు సాధించారు. ఈ విజయాలు మంథన్‌లోని విద్యార్థులు, ఉపాధ్యాయుల కృషి, అంకితభావానికి నిదర్శనంగా నిలిచాయి. 10వ తరగతిలో కిషోర్ 97.6 శాతంతో అగ్రస్థానంలో నిలిచారు. శ్రేయ, అద్వైత్ వరుసగా 96.8 శాతం, 96.4 శాతంతో రెండో స్థానంలో ఉన్నారు.రోహిణిష్ 12వ తరగతిలో 96.8 శాతం స్కోర్‌తో టాపర్‌గా నిలిచారు.అభిరామ్ 93.8 శాతం, అనిక 90.8 శాతంతో రెండో స్థానంలో నిలిచారు.సీబీఎస్ఈ 10వ తరగతిలో మొత్తం 45 శాతం మంది విద్యార్థులు 90 శాతం పైగా మార్కులు సాధించారు. సీబీఎస్ఈ పాఠ్యాంశాల్లో 12వ తరగతి విద్యార్థుల్లో 25 శాతం మంది 90 శాతం పైగా మార్కులు పొందారు. 10వ, 12వ తరగతి విద్యార్థులు వరుసగా 86 శాతం 82 శాతం సగటు సాధించారు. 10వ తరగతిలో 78 శాతం మంది విద్యార్థులు 80 శాతం పైగా మార్కులు సాధించారు. 12వ తరగతిలో 62 శాతం పైగా విద్యార్థులు అదే మైలురాయిని అధిగమించారు. ఈ సందర్భంగా మంథన్ స్కూల్ హైదరాబాద్ ప్రిన్సిపాల్ సుర్జీత్ సింగ్ మాట్లాడుతూ మంథన్‌లోని విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. 10, 12వ తరగతుల విద్యార్థుల విజయాలు రాబోయే బ్యాచ్‌లకు ప్రేరణ అన్నారు. ఈ విజయం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. అదే సమయంలో గర్వంగా కూడా ఉందన్నారు. రాబోయే బ్యాచ్‌లు అత్యుత్తమ ఫలితాల కోసం కృషి చేసేందుకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు. అంకితభావంతో పని చేసే ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంథన్ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ రుచిక ఉపాధ్యాయ మాట్లాడుతూ కష్టపడి పనిచేయడం, నిబద్ధత విజయానికి కీలకమని తెలిపారు. ఈ ఏడాది మా విద్యార్థులు విజయం సాధించారన్నారు. ఈ విజయాలు తమకే కాకుండా మొత్తం పాఠశాలకు గర్వకారణం అన్నారు. మా విజయానికి స్ఫూర్తి, దిశ కీలకంగా ఉన్న అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అన్నారు. వీరికి ఎంతగానో రుణపడి ఉంటామని తెలిపారు.

# అవిశ్వాసం దిశగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్

- 21 మంది కార్పొరేటర్లతో బోడుప్పల్ నగర మేయర్ పై అవిశ్వాసం
- మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాసం నోటీసు అందజేసిన కార్పొరేటర్లు
- కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి
- బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ తదుపరి మేయర్ గా తోటకూర అజయ్ యాదవ్.?




**మేడిపల్లి మే17 ప్రజాజ్యోతి** బోడుప్పల్ కార్పొరేషన్ లో మేయర్ పీఠంపై అవిశ్వాసం పెట్టబోతున్న నేపథ్యంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో 21మంది కార్పొరేటర్ల బృందం తో కలిసి మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కు అవిశ్వాస తీర్మాన నోటీసులు అందజేశారు ఈ కార్యక్రమం లో మేడ్చల్ మాజీ శాసన సభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యను పరిష్కరించండి

## పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి





**మేడిపల్లి మే17 ప్రజా జ్యోతి** నీటి సమస్య కు పరిష్కరించాలని పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు కాలనీలో పర్యటించి ప్రజలకు అందుతున్న మౌలిక సదుపాయాలను,ఎదురవుతున్న సమస్యలను తుంగతుర్తి రవి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతు కాలనీలలోని పలు ఇండ్లకి నీటి సరఫరా పైప్ లికేజీ అవుతున్న వల్ల ప్రజలకు సరిపడా నీరు రాకపోవటం తో ఇబ్బంది పడుతున్నారు అని అన్నారు వాటర్ సప్లై ప్రెషర్ పెంచేలాగా నూతన గేటేవాల్స్ ఏర్పాటు చేసి నూతన పైప్ లైన్లు వేయాలని జలమండలి అధికారులను పిలిచి ప్రజలకు సమయానికి సరిపడా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం లో జలమండలి మేనేజర్ తిరుపతి, విజయ్ పాల్ రెడ్డి,కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ, మల్లారెడ్డి, శశికుమారి, రాము, కాలనీ కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

## - బూర నర్సయ్య గౌడ్

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు. ఆయన గెలుపు కోసం భువనగిరిలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. నిరుద్యోగుల సమస్యలపై పోరాడే మంచి నాయకుడు ప్రేమేందర్ రెడ్డి అని కొనియాడారు. ఆ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# తండ్రి పై చేయి చేసుకున్ననని మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

**చిన్నకోడూర్ , మే 17(ప్రజాజ్యోతి):** అకారణంగా తండ్రి పై చేయి చేసుకున్నామని మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని చంద్లపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం చంద్లపూర్ గ్రామానికి చెందిన వల్లెపు శేఖర్ (24) తన చెల్లెలు ఇంటిలో అమ్మా యాదమ్మ,నాన్న మల్లయ్య లు గొడవ పడుతున్నారని ఫోన్ చేసిందన్నారు. విషయం తెలుసుకున్న శేఖర్ ఇంటికి పోయి నాన్న మల్లయ్య పై చేయి చేసుకున్నాడు. తర్వాత నాన్నది ఏమి తప్పు లేదని తనపై అకారణంగా చేయి చేసుకున్నానని, నా మొహ%శీ% నాన్న కు ఎలా చూపించాలని మనస్థాపంతో గ్రామ శివారులో గురువారం పురుగుల మందు సేవించాడు. తన స్నేహితునితో అకారణంగా నాన్న పై చేయి చేసుకున్నానని పురుగుల మందు సేవించి మరణిస్తున్నానని ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. గమనించిన కుటుంబ సభ్యులు సిద్దిపేట లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. చికిత్స పొందుతూ యువకుడు గురువారం రాత్రి మరణించాడు.ఈసంఘటనపై తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.గమనించిన కుటుంబ సభ్యులు సిద్దిపేట లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. చికిత్స పొందుతూ యువకుడు గురువారం రాత్రి మరణించాడు.ఈసంఘటనపై తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# లక్ష్యం అధిగమించేలా మొక్కల పెంపకం చేపట్టాలి

## - ఎంపీడీఓ నరేందర్ రెడ్డి - చౌదర్పల్లిలో నర్సరీ, డ్రైనేజీ సమస్యల పరిశీలన

**యాచారం, మే 17 (ప్రజాజ్యోతి):** పారిశుద్ధ్య పనుల నిర్వహణలో సిబ్బంది ఎప్పటికప్పుడు జాగ్రత్తలు వహించాలని ఎంపీడీఓ నరేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చౌదర్పల్లిలో శుక్రవారం నర్సరీ, డ్రైనేజీ సమస్యలు ఎంపీడీవో నరేందర్ రెడ్డి పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. వేసవిలో మొక్కల పెంపకం పట్ల మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిర్దేశించిన లక్ష్యం కన్నా మరిన్ని మొక్కల పెంపకాన్ని విరివిగా చేపట్టడంపై దృష్టి సారించాలని అన్నారు. వర్షాలు పడడంతో మొక్కలు నాటేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రామాల్లో డ్రైనేజీల్లో మురుగునీరు సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని తద్వారా పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం వహించవద్దని ప్రధానంగా వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీడీవో పేర్కొన్నారు.



# డ్రైనేజీలు పరిశుభ్రం.. బురద నీరు తొలగింపు





**మల్కాజిగిరి, మే 17, (ప్రజాజ్యోతి):** గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి మల్కాజిగిరిలో జలమయమైన ప్రాంతా ల్లో సిబ్బంది పర్యటించి బురద నీరు తొలిగించా రు. డ్రైనేజీలు పరిశుభ్రం చేశారు. అధికారులు సహాయ చర్యలు చేప ట్టారు. మల్కాజిగిరి డివి జన్ పరిధిలోని బాల సర స్వతినగర్ కాలనీలో ప్రధా న డ్రైనేజీ నాలా రిటైనింగ్ వాల్ కూలి పోవడంతో డ్రైనేజీ సిల్ట్, మురుగు నీరు కాలనీలోని ఇండ్లలో కి ప్రవేశించడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందు లకు గురయ్యారు. మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం డివి జన్ మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్ జిహెచ్ ఎంసి,జలమండలి అధికా రులు సిబ్బంది సహకా రంతో ఆయా వీధులలో చేరిన మురుగు నీరును పరిశుభ్రం చేయించారు. తాత్కాలికంగా ఇసుక సంచులు తీసుకుని వచ్చి ప్రహరి నిర్మాణ పనులు చేశారు. సమస్య మపై తక్ష ణమే స్పందించి చర్యలు చేపట్టిన అధికా రులు,సిబ్బందికి స్థానికు లు కృతజ్ఞతలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ప్రవీణ్ కుమార్, బాబు, ప్రవీణ్, శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు రాములు, బాబు, శ్రీకాంత్, సతీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, మే 17, (ప్రజాజ్యోతి):** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లోని కస్తూరి బాయ్ నగర్ లో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుం టానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆ కాలనీ వాసులు ఎమ్మెల్యే ను తన క్యాంపు కార్యాల యంలో కలిసి సమస్య లను వివరించారు. పోచ మ్మ దేవాలయం సమీపం లో వంగిపోయిన విద్యుత్ స్తంభాన్ని మార్చాలని, బోర్ వెల్ మరమ్మత్తు, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే వెంటనే స్పందించి, ఆయా సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవా లని సంబంధిత అధికారు లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కస్తూరీ బా య్ నగర్ కాలనీ వాసులు సంజీవరావు, కృష్ణ, సత్య నారాయణ, మాధవి, సువర్ణ తదితరులు పాల్గొ న్నారు.

# ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు



**గోదావరిఖని, మే 17 (ప్రజా జ్యోతి)** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో శుక్రవారం పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.స్థానిక మార్కండేయ కాలనీ రాజేష్ టాకీస్ సమీపంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆరాధన గురు పూజ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో అభిషేకాలు, అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జమ్ జమ్ జెమ్స్ అండ్ జ్యూలరీ ముబీన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు ముస్లిం సోదరులు మజ్జిగ ,పండ్ల రసాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 331 వ ఆరాధన గురుపూజ మహోత్సవంలో పారిశ్రామిక ప్రాంత ముస్లిం సోదరులు సంఘీభావంగా కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయం అన్నారు. హిందూముస్లింలు వేరువేరు కాదని చెబుతూ మజ్జిగ, పండ్ల రసం పంపిణీ చేయడం ఆనంద దాయకమన్నారు.జమ్ జమ్ జెమ్స్ అండ్ జ్యువలర్స్ ముబీన్ మాట్లాడుతూ 331 సంవత్సరాల క్రితమే సిద్ధప్ప ను తన శిష్యునిగా చేసుకుని కులాలు మతాలు వేరు కాదని మనుషులందరూ ఒకటేనని వీరబ్రహ్మేంద్రస్వామి ఆనాడే చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో ముబీన్ ,నాజీముద్దీన్, అబీడ్,సీరాజ్, సర్వార్,జాహిద్ బెయిగ్, రీయాజ్,సయిఫ్,ఫురాన్,సను, ఖాజా అక్రమ్ పాల్గొన్నారు.

# స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలి

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

– పెద్దయ్యాక ఏం అవ్వాలనుకుంటున్నారు అంటూ చిన్నారులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్

– చిన్నతనం నుండి మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలి

– సమ్మర్ క్యాంపులను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి

– అమర్ నగర్ సమ్మర్ క్యాంప్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -17:** విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి పట్టణంలోని అమర్ నగర్ లో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ను పరిశీలించి, వేసవి సెలవుల్లో ఆట, పాటలతోపాటు చదువు నేర్చుకోవాలనే ఉద్దేశ్యంతో సమ్మర్ క్యాంపులను నిర్వహిస్తున్నామని వీటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమ్మర్ క్యాంపులోని విద్యార్థులతో ముచ్చటిస్తూ పిల్లలు పెద్దయ్యాక ఏం అవ్వాలనుకుంటున్నారు అని ప్రశ్నించారు. డాక్టర్ అవుతానని ఒకరు, పెయింటింగ్ ఆర్టిస్టు అవుతా అని ఒకరు, సైన్యంలో చేరుతానని మరోకరు, టీచర్ అవుతానని కొందరు, ఎయిరోనాటికల్ ఇంజనీర్ అవుతానని మరో విద్యార్థి తమ లక్ష్యాలను జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. మన జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు మనం అనుసరించాల్సిన వ్యూహాలను తెలుసుకోవాలని, దానికి అనుగుణంగా మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సైన్యంలో చేరాలంటే శారీరకంగా సైతం మనం బాగా దృఢంగా తయారు కావాలని, అదే విధంగా పెయింటింగ్ ఆర్టిస్టు గా ఎదగాలంటే ఇంటి నుంచి వచ్చే ఒత్తిడులను తట్టుకుంటూ దృఢంగా ఉండాలని అన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలంటే ముందస్తుగా మనం మంచి ఆరోగ్యంతో ఉండాలని, దీనికోసం చిన్నతనం నుంచే మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవా లని కలెక్టర్ తెలిపారు. చిన్నతనం నుంచే ఇంటి ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోవాలని, మంచి పౌష్టికాహారాన్ని మాత్రమే తీసుకోవాలని, రోజు కొంత సమయం శారీరక దృడత్వం కోసం వ్యాయామం, క్రీడలు ఆడటం వంటివి చేయాలని అన్నారు. చిన్నతనం నుంచే పిల్లలు పుస్తక పఠనం అలవర్చుకోవాలని అన్నారు. మనం పెద్ద ఆశయాలను ఏర్పాటు చేసుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని, ఇటీవల కాలంలో భారతదేశ శాస్త్రవేత్తలు చంద్రయాన్ -3 ను విజయవంతంగా చంద్రుడి పైకి పంపారని, పిల్లలు వీటిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా, వైద్యులుగా, ఐఏఎస్, ఐపిఎస్, దేశ సేవ చేసే విధంగా గొప్ప స్థానాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. సమ్మర్ క్యాంప్ లోని పిల్లలు వారు వేసిన పెయింటింగ్ లను కలెక్టర్ కు చూపించి, వాటిపై కలెక్టర్ ఆటోగ్రాఫ్ చేయించుకున్నారు. అనంతరం పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పాఠశాలల్లో టాయిలెట్లు, ఇతర వసతులు ఉండేలా పర్యవేక్షించాలని రెగ్యులర్ గా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సమ్మర్ క్యాంప్ వాలంటీర్ మితేష్ సింగ్, సమ్మర్ క్యాంప్ పిల్లలు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం లోపించకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలి

– జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి దేవరావు



**మెట్‌పల్లి ప్రతినిధి మే 17 ( ప్రజా జ్యోతి) :** గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండి చర్యలు చేపట్టాలని జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి దేవారావు అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలంలోని యమాపూర్ గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి శానిటేషన్ పై సమీక్ష నిర్వహించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామలలో మురికి కాలువల్లో నీటి నిల్వ ఉ ఒడకుండా చూసుకోవాలని, బోరు బావులలో బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని, గ్రామాల్లో దోమల నివారణ కోసం ఫాగింగ్ చేస్తూ పారిశుద్ధ్య నివారణ కోసం సిబ్బంది అప్రమత్త చర్యలు చేపట్టాలన్నారు. ఆరోగ్య సిబ్బంది మలేరియా టైఫాయిడ్ బారిన ప్రజలు పడకుండా ఎప్పటికప్పుడు మందులు అందించాలన్నారు. మిషన్ భగీరథ పై అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీరు సక్రమంగా వచ్చేలా చూసుకోవాలని నీటి నిల్వ లేకుండా శుక్రవారం డ్రైడేను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ కృపాకర్, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ అఖిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు